షాపింగ్ మాల్‌ను సందర్శించి బాధితులతో మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

అగ్ని ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే పల్లా

జనగామ, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రంలో అగ్ని ప్రమాదం జరిగిన షాపింగ్ మాల్స్, బట్టల దుకాణాలు, ఇతర షాపులను సోమవారం స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సందర్శించి బాధితులను ఓదార్చారు. ఘటనకు కారణాలు, నష్టం అంచనా, మంటలు ఆర్పడంతో అగ్నిమాపక శాఖ అధికారుల పని తీరు, ఇతర జిల్లా అధికారులు స్పందించిన తీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. తమకు తీరని నష్టం జరిగిందని, ప్రభుత్వం నుంచి సాయం అందించేలా చూడాలని బాధితులు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. దీనిపై స్పందిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. అయితే జిల్లా కేంద్రంగా ఆవిర్భవించిన జనగామలో పేరుకే అగ్నిమాపక కేంద్రం ఉందని, భారీ ప్రమాదం జరిగితే మంటలను అదుపులోకి తెచ్చే నీటి నిల్వ సామర్థ్యం ఉన్న ట్యాంకులు లేవని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దీనిపై అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడి జిల్లా కేంద్రానికి అవసరమైన హంగులతో ఆధునిక ఫైరింగ్ యంత్రాలను అందుబాటులో ఉంచేలా ప్రయత్నం చేస్తానని చెప్పారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, స్థానిక కౌన్సిలర్ బండ పద్మ, కౌన్సిలర్లు గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, పేర్ని స్వరూప, గుర్రం భూలక్ష్మి, కమలమ్మ, సుమలత, వాంకుడోత్ అనిత, దయాకర్, బీఆర్ఎస్ నాయకులు బండ యాదగిరిరెడ్డి, గుర్రం నాగరాజు, తిప్పారపు విజయ్, జైన రమేశ్ తదితరులు ఉన్నారు.

ఆర్ఎస్ బ్రదర్స్ యజమాని తండ్రి మృతి..

అగ్ని ప్రమాదంలో ఆర్ఎస్ బ్రదర్స్ బట్టల షాపు కాలిబూడిద కావడంతో విపత్తును తట్టుకోలేక దుకాణం యజమాని తండ్రి సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హుటాహుటిన బాధితుడి ఇంటికి వెళ్లి ఓదార్చి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. మరోవైపు సీపీఐ నాయకుడు మంగళంపల్లి జనార్ధన్ మృతి చెందగా ఆయన నివాళులర్పించారు. అంతిమయాత్రలో పాల్గొని మృతుడి కుమారుడైన జేపీసీ జిల్లా నాయకుడు మంగళంపల్లి రాజు, కుటుంబ సభ్యులను పల్లా పరామర్శించారు.

ఆలయ భూమికి అక్రమ పట్టాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

జనగామ రూరల్, అక్టోబర్ 28 : మండలంలోని చౌడారం గ్రామానికి చెందిన రంగనాయక దేవాలయ భూమిని మరిగడి-చౌడారం ఎంపీటీసీ భర్త అయాన సలేంద్ర శ్రీనివాస్ అక్రమంగా పట్టా చేసుకున్నారని పలువురు ఆరోపించారు. దీనిపై సోమవారం కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌సెల్‌లో ఫిర్యాదు చేశారు. రంగనాయక స్వామి ఆలయం భూమి సర్వే నంబర్ 288లో 35.20 ఎకరాలుండగా, ఇందులో నుంచి 288-ఎ3గా చేసి 2018లో ఎకరం భూమికి అప్పటి రెవెన్యూ అధికారులు అక్రమంగా పట్టాచేశారని తెలిపారు. దీనిపై గత మార్చి14న కలెక్టర్‌కు స్థానికులు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపి భూమిని అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

నర్మెట, అక్టోబర్ 28: ఉపాధ్యాయ సమస్యలను వచ్చే నెల 22వ తేదీ పరిష్కరించాలని, లేకుంటే 23న హైదరాబాద్‌లో ధర్మాగ్రహదీక్ష చేపడుతామని టీపీయూఎస్ మండల అధ్యక్షుడు చిక్కుడు మహేందర్ అన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కేవీ రామానుజచారికి సోమవారం వినతిపత్రం అందించారు.

మృతుడి కుటుంబానికి రాజయ్య పరామర్శ

చిల్పూరు,అక్టోబర్ 28 : మండలంలోని వెంకటాద్రిపేటకు చెందిన కనకం సలీం అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆకుల కుమార్, మాజీ సర్పంచ్ సురేశ్, కనకం వెంకన్న, మంతెన రాజు, వెంకటస్వామి పాల్గొన్నారు..

దుర్గామాత ఆలయానికి కార్వాన్ ఎమ్మెల్యే విరాళం

చిల్పూరు,అక్టోబర్ 28 : మండలంలోని మల్కాపూర్‌లో జయ దుర్గామాత ఆలయానికి కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినొద్దీన్ రూ.50 వేలు విరాళం అందించారు. విరాళాన్ని స్థానికులు కొమ్మరాజుల శ్రీనివాస్, బందారపు రమేశ్ ఆధ్వర్యంలో మార్కెట్ డైరెక్టర్ యశ్వంత్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శివరాత్రి రవి, అలుగు అశోక్, కెంగర్ల అరుణ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, RAMA DEVI D (Old Name), W/O. PASHIKANTI RAVINDER, R/O. H.No. 16-04-1392, Under Bridge Road, Shivanagar, Warangal. I have changed my name as PASHIKANTI RAMYA(New Name).
NTW-446

WANTED

jobs Apply Now!

హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 9177333978.
WGL-NT-98842

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి

రఘునాథపల్లి అక్టోబర్ 28 : ఆర్టీసీ సేవలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని జనగామ డిపో మేనేజర్ స్వాతి అన్నారు. మండలంలోని మంగళిబండ తండాకు ఆర్టీసీ బస్ సర్వీస్‌ను సోమవారం ప్రారంభించారు. స్వాతి మాట్లాడుతూ మంగలి ప్రజల కోరిక మేరకు ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్, సిబ్బంది కుర్ర సురేందర్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్, కనకయ్య పాల్గొన్నారు.

వృద్ధురాలు మృతి

రఘునాథపల్లి అక్టోబర్ 28: రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందగా, మరొకరు గాయపడిన ఘటన మండలంలోని కోమల్ల సమీపంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కోమల్లకు చెందిన కొరిపెల్లి లక్ష్మి (70) ఇదే గ్రామానికి చెందిన బండి భారతమ్మ సోమవారం చింతలగూడెం వెళ్లేందుకు హైవే దాటుతున్నారు. ఈ క్రమంలో కారు ఢీకొనడంతో లక్ష్మి, భారతమ్మకు తీవ్రగాయాలయ్యాయి. బాధితులను జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించగా లక్ష్మి మృతి చెందింది. భారత మ్మకు మెరుగైన వైద్యం కోసం ప్రవేటు ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

ధాన్యం చోరీ

జఫర్‌గఢ్, అక్టోబర్ 28 : మండలంలోని సూరారం శివారు చెర్లతండాలో ధాన్యాన్ని ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తుల దొంగిలించారని ఎస్సై రామ్‌చరణ్ తెలిపారు. సూరారం శివారు చెర్ల తండాకు చెందిన లకావత్ యాకూబ్ ఆదివారం వరి కోసి ధాన్యాన్ని శివారులోని రోడ్డుపై ఆరబోసి రాత్రి ఇంటికి వెళ్లాడు. ఈ క్రమం లో అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మూడు క్వింటాళ్ల ధాన్యాన్ని దొంగిలించారని ఎస్సై తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అధికారుల నిర్లక్ష్యంపై కౌన్సిలర్ల ఆగ్రహం

- పరిపాలనలో కమిషనర్ వైఫల్యాలపై నిలదీత
- వాడీవేడిగా జనగామ మున్సిపల్ సర్వసభ్య సమావేశం

సమస్యలపై కమిషనర్‌ను నిలదీస్తున్న అన్ని పార్టీల సభ్యులు

జనగామ, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ) : పట్టణ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం.. పరిపాలన అంశాల్లో వైఫల్యాలను ఎత్తిచూపుతూ అన్ని పార్టీల కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు సహా సంబంధిత అధికారులను నిలదీశారు. సోమవారం చైర్‌పర్సన్ పోకల జమున అధ్యక్షతన జరిగిన జనగామ మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో తొలుత బీజేపీ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్రగుప్తా మాట్లాడారు. కౌన్సిల్ సమావేశానికి సంబంధిత అధికారుల గైర్హాజరు, ఎల్ఆర్ఎస్ వివరాలు అడిగిన సభ్యులకు కమిషనర్ నిర్లక్ష్యపు సమాధానం చెప్పడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోడియం వద్దకు వెళ్లి నిలదీశారు. ఫైర్ ఇంజిన్ ఆలస్యంగా రావడంతోనే విజయ షాపింగ్ మాల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఆస్తి నష్టం ఎక్కువ ఉందన్నారు. ఘటనా స్థలంలో మున్సిపల్ సిబ్బందితో సహాయక చర్యలు చేపడితే బాగుండేదని అన్నారు. టేబుల్ ఎజెండాను కొందరు సభ్యులకు మాత్రమే పెట్టడంపై పలువురు సభ్యులు పోడియం వద్దకు వెళ్లి కమిషనర్‌తో వాగ్వివాదానికి దిగారు. బీఆర్ఎస్ సభ్యురాలు వాంకుడోత్ అనిత మాట్లాడుతూ తమ వార్డులో పేరుకుపోయిన సమస్యలపై అధికారులను ప్రశ్నించారు. మరో సభ్యురాలు గుర్రం భూలక్ష్మి మాట్లాడుతూ తమ వార్డులో అండర్ పాస్ పనులు పూర్తి చేయడం లేదని, సీసీ డ్రైన్స్ పనులు ఉన్నా పట్టించుకోవడంలేదన్నారు. కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ వంగాల కల్యాణి మాట్లాడుతూ తన వార్డులో టెండర్ అయినా పనులు కావడం లేదన్నారు. జక్కుల అనిత మాట్లాడుతూ పత్రికల్లో వస్తున్న అంశాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. గంగరబోయిన మల్లేష్ మాట్లాడుతూ వాటర్ సప్లైలో ఉండాల్సిన భిక్షపతిని శానిటేషన్ సెక్షన్‌లో వేయడం వల్లే అవినీతి జరుగుతున్నదని, వెంటనే వాటర్ సప్లై సెక్షన్‌కు మార్చాలన్నారు. మల్లిగారి చంద్రకళ మాట్లాడుతూ ఇతర వార్డుల్లో పనులు పెడుతూ తన వార్డులో ఎందుకు చేపట్టడం లేదని నిలదీశారు. పేర్ని స్వరూప మాట్లాడుతూ తాను అడిగితే నిధులు లేవంటున్న అధికారులు ఇతర వార్డుల్లో పనులు ఎలా చేస్తున్నారని, పనులు ఎందుకు కావడం లేదని నిలదీశారు. కాంగ్రెస్ సభ్యుడు రాంచందర్ మాట్లాడుతూ మున్సిపల్‌లో శానిటేషన్ సిబ్బంది ఎంతమంది ఉన్నారు? వారు ఎక్కడెక్కడ పని చేస్తున్నారు? జవాన్లు సరైన పద్ధతిలో పనిచేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సభ్యురాలు బండ పద్మ మాట్లాడుతూ కుక్కల బెడద ఎక్కువగా ఉందని అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడంలేదన్నారు. కుక్కల కారణంగా పిల్లలు, పెద్దలు బయటకు రావాలంటే జంకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి సుమలత మాట్లాడుతూ ఎజెండాలోని అంశాలు అందరికీ సమానంగా పెట్టాలని పక్షపాతం చూపించొద్దన్నారు. వీటిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు కొందరి కారణంగా తాను పనులు చేయలేకపోతున్నానని, మీరంతా జోక్యం చేసుకోకుంటే పనులు పూర్తిస్థాయిలో చేస్తానని అన్నారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన అన్నిపార్టీల సభ్యులు ఒక్కసారిగా లేచి ఇబ్బంది పెడుతున్న సభ్యులెవరో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎజెండా సహా టేబుల్ ఎజెండా అంశాలను ఆమోదించిన కౌన్సిల్ ప్రతి వార్డుకు రూ.5 లక్షల అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని తీర్మానం చేశారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, డీఈ చంద్రమౌళి, ఏఈ మహిపాల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గోపయ్య, మేనేజర్ రాములు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలి

సదస్సులో మాట్లాడుతున్న రావుల సంతోష

జనగామ, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ) : ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆశవర్కర్లకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని, లేకుంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆశవర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు రావుల సంతోష అన్నారు. సోమవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వేముల నర్సింగం అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆశ కార్యకర్తల జిల్లా సదస్సులో ఆమె మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆశవర్కర్లకు వేతనాలు పెంచడంతోపాటు వారికి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన ఘనత ఉద్యమ నేత కేసీఆర్‌కు దక్కిందన్నారు. ఆశవర్కర్లు వెట్టిచాకిరీ చేస్తున్నారని, తాము అధికారంలోకి వస్తే వేతనం రూ.18 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీని సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేయాలని సంతోష డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ఆశ వర్కర్ల వేతనాలు పెంచలేదని, పైగా ఉద్యోగ భద్రత కల్పించడంలోనూ విఫలమయ్యారని విమర్శించారు. జాబ్ చార్ట్‌లో లేని పనులను సంబంధిత అధికారులు నిర్బంధంగా చేయిస్తున్నారని ఆమె మండిపడ్డారు. సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశవర్కర్లు శోభ, విజయ, మంజుల, రేణుక, రమ, సునీత, భాగ్య, రమాదేవి, రజిత, సంతోష, స్వప్న, సౌజన్య, సునీత తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటిని కలిసిన ఎమ్మెల్యే కడియం

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 28 : రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని మంత్రి క్వార్టర్స్‌లో పొంగులేటిని ఆయన కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కడియం వెంట భద్రాచలం, ఇల్లందు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య ఉన్నారు.

పొంగులేటికి శుభాకాంక్షలు తెలుపుతున్న కడియం

యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

జఫర్‌గఢ్, అక్టోబర్ 28 : యూటీఎఫ్ మండల నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. మండలంలోని తిమ్మంపేటలో జిల్లా కోశాధికారి తాడూరి సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయ ప్రకాశ్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా భూక్యా వంశీ కృష్ణ, ఉపాధ్యక్షులుగా భూక్యా బాలాజీ, ఉదయశ్రీ, ప్రధాన కార్యదర్శిగా భానుప్రకాశ్, కోశాధికారిగా వంగ నాగరాజు, ఎఫ్‌డబ్ల్యూఫ్ కన్వీనర్‌గా అయిత కృష్ణమోహన్, కిరణ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.శ్రీనాథ్, కోరుకొప్పుల రాజు, బాల మురళీ కృష్ణ, పిట్టల మహేందర్, నల్ల ప్రవంతి పాల్గొన్నారు.

మార్కండేయ ఆలయ ప్రారంభానికి ఆహ్వానం

చిల్పూరు, అక్టోబర్ 28 : మండలంలోని చిన్నపెండ్యాలలో వచ్చే నెల 16, 17, 18 తేదీల్లో భక్త మార్కండేయస్వామి ఆలయ ప్రారంభంతోపాటు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఆహ్వానించారు. ఈ మేరకు సోమవారం ఉత్సవ కమిటీ సభ్యులు పేరాల రాజమౌళి, బత్తుల రాజన్ బాబు, పేరాల పెద్ద కుమారస్వామి, మంద రాజమౌళి తదితరులు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో మంద రాజు, వేముల సత్యనారాయణ, వలపదాసు రాంబాబు, కనుకుంట్ల నారాయణ, శాగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యాకాంతారావు ఓ రాజకీయ బ్రోకర్ : బీఆర్ఎస్

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పాలకుర్తి, అక్టోబర్ 28: పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతారావు ఓ రాజకీయ బ్రోకర్ అని, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్తాడని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కడుదుల కర్ణాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాకాంతారావుతో పాటు కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కాలి గోటికి సరిపోరన్నారు. యాకాంతారావు బండారాన్ని త్వరలోనే బయట పెడతామని హెచ్చరించారు. దయాకర్‌రావు కాళ్లు మొక్కితే యాకాంతారావుకు సర్పంచ్ టికెట్ ఇచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. యాకాంతారావు బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు ఉషమ్మను తల్లి అన్నావు ఇప్పుడేమో యశస్వినీరెడ్డి, ఝాన్సీరెడ్డిని తల్లి అంటున్నావు నీ చరిత్ర వాళ్లకు అంతా తెలుసునని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ కార్యదర్శి ఎడవెల్లి కృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల ఆశోక్‌రెడ్డి, ధరావత్ యాకూబ్‌నాయక్, గుగ్గిళ్ల యాకయ్య, ఘనపురం సురేశ్, వీరమనేని హనుమంతరావు, కటారి పాపారావు, బెల్లి యుగేందర్, వీరమనేని తిమ్మారావు, శేరువెంకన్న, ఎండీ అబ్బాస్‌ఆలీ, రాజు మహ్మద్, కత్తి సైదులు, నీరటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ప్రొఫైల్‌ను యూడైస్ ప్లస్‌లో పూర్తి చేయాలి.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్ రెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 28 : ప్రతి విద్యార్థి ఎడ్యుకేషన్ ప్రొఫైల్‌ను యూడైస్ ప్లస్‌లో నమోదు చేయాలని జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ రెడ్డి సూచించారు. సోమవారం స్టేషన్‌ఘన్‌పూర్, చాగల్ ప్రాథమిక పాఠశాలలతోపాటు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆయన తనిఖీ చేశారు. పాఠశాలలపై ప్రతిరోజూ జిల్లా కలెక్టర్ మానిటరింగ్ చేస్తారని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు సదామోహన్, సోమనారాయణ, రామకృష్ణ, కృతమూర్తి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్

అర్జీదారులు స్వీకరిస్తున్నషేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, అక్టోబర్ 28 : ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజా వాణి'లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్‌తో కలిసి ఆయన 38 మంది నుంచి అర్జీలు స్వీకరించారు. బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన మంచాల రాజయ్య వారసత్వంగా తనకు రావాల్సిన పొత్తుల భూమిని పాలివాండ్లు అక్రమ పట్టా చేయించుకున్నారని తెలిపారు. దీనిని పరిష్కరించేందుకు తహసీల్దార్ గత జూలై 23న వారికి నోటీసులు జారీ చేసినా హాజరుకాలేదని, తనకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. రఘునాథపల్లి మండలం మండెలగూడేనికి చెందిన దాసరి నర్సయ్యకు ఖిలాషాపురం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 518లో రావాల్సిన 1.01 ఎకరాల భూమిని మరో వ్యక్తి అక్రమంగా పట్టా చేసుకొని పాస్‌బుక్ పొందాడని, దీనిని రద్దు చేయాలని కలెక్టర్‌కు అర్జీ అందజేశారు. లింగాల ఘనపురం మండలం నెల్లుట్లకు చెందిన దామెర కేదారమ్మ తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులు సమర్పించిన దరకాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. స్టేషన్ ఘన్‌పూర్ యూనిట్-2 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుశీల, జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, డీఆర్డీవో వసంత, సీపీవో శ్రీనివాస్, డీపీవో స్వరూప, డీసీఎస్‌వో సరస్వతి పాల్గొన్నారు.

పకడ్బందీగా కుటుంబ సర్వే

జనగామ చౌరస్తా, అక్టోబర్ 28 : సమగ్ర కుటుంబ సర్వేను జిల్లాలో పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు ఉపయోగకరంగా మారే సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ తదితర అంశాలకు సంబంధించిన వివరాలను సేకరించడానికి జిల్లాలో కసరత్తు పూర్తయిందని తెలిపారు. సర్వే కోసం ప్రతి 150 కుటుంబాలకు ఎన్యూమరేటర్, డేటా ఆపరేటర్లను నియమించినట్లు పేర్కొన్నారు. 10 మంది ఎన్యూమరేటర్లకు సూపర్‌వైజర్, ప్రతి మండలానికి నలుగురు నోడల్ అధికారులు తెలిపారు. మండల నోడల్ అధికారులను మానిటరింగ్ చేయడానికి జిల్లా స్థాయి నోడల్ అధికారులు ఉంటారని పేర్కొన్నారు. గడువులోగా సర్వే పూర్తి కావాలని ఆయన కోరారు.

కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలి

ప్రజాప్రతినిధులు, అధికారులు

చిల్పూరు/బచ్చన్నపేట/దేవరుప్పుల/స్టేషన్‌ఘన్‌పూర్/పాలకుర్తి, అక్టోబర్ 28 : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. చిల్పూరు మండలం పల్లగుట్ట, వెంకటాద్రిపేటలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ మార్కెట్ చైర్మన్ లావణ్యశిరీష్‌రెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, మార్కెట్ డైరెక్టర్ పేరాల సుధాకర్, చిల్పూరు ఆలయ మాజీ చైర్మన్ పొట్లపెల్లి శ్రీధర్‌రావు, తహసీల్దార్ సరస్వతి, ఎంఆర్ఐ కాల్వ శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేశ్ పాల్గొన్నారు. బచ్చన్నపేట మండలం సాల్వాపూర్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కెమిటీ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి అన్నారు. శ్వేత మాట్లాడుతూ కొనుగోలు రైతులు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సీసీ నర్సింహులు, దీపిక గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు కవిత, కమిటీ సభ్యులు పద్మ, నవనీత, లక్ష్మి, ధనలక్ష్మి, సోని. వీవోఏలు రేణుక పాల్గొన్నారు దేవరుప్పుల మండలం కొత్తవాడ, ధర్మాపురం, రాంభోజీగూడెం, నీర్మాల, సీతారాంపురం, కామారెడ్డిగూడెంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎస్సై సృజన్‌కుమార్, మండల సమాఖ్య అధ్యక్షురాలు నల్ల ఉమ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం వెంకట్‌రెడ్డి, సమాఖ్య కార్యదర్శి కారుపోతుల సంధ్య, శారద, సీసీలు ఉమ, వసంత, రామచంద్రం, సోమనారాయణ, వీవోఏలు నల్ల ఆండాలు, గంగరాజు, అశ్విని, సోమలక్ష్మి, సమత, స్థానిక నాయకులు నల్ల శ్రీరాం, సురేశ్‌బాబు, రతన్ పాల్గొన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం పామునూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి ప్రారంభించారు. మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఏపీఎం కుమారస్వామి, కోతి రాములు, ఇనుగాల కరుణాకర్ రెడ్డి, అన్వర్, బత్తిని రాజు, నవ్యశ్రీ గ్రామైక్య సంఘం బాధ్యులు దేవిక, విజయదేవి, సుజాత, పర్వీనా పాల్గొన్నారు. రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాదె రమేశ్. మహేశ్వరి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు బురుగు.లావణ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీ ధర్, మాజీ ఎంపీటీసీ కృష్ణ, ఎంఎస్ అధ్యక్షురాలు లక్ష్మి, ఏపీఎం సారయ్య పాల్గొన్నారు. పాలకుర్తి మండలం పెద్దతండా, వల్మి